నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

నవతెలంగాణ-బోథ్

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కేటాయిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ నాయకుడు కోవ దౌలత్‌రావు అన్నారు. బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలోని పారిశ్రామికవేత్త ఏలేటి అశ్విన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఆశావాహ అభ్యర్థిగా బరిలో నిలబడే అవకాశం వస్తే మద్దతు కావాలని అశ్విన్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామ్ లక్ష్మణ్ గౌడ్, మద్దెల మహేష్, సాగర్‌రెడ్డి, పవన్ కోట, సిర్పూర్ మహేష్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడాల అనీష్ కుమార్ పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని బీసీ సంఘ భవన్‌లో అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవాన్ని పట్టణ మేరు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సంఘం జెండాను సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం నాందేవ్ మహారాజ్ చిత్రపటంతో పాటు మిషన్‌కు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దివార్ సంతోష్, ప్రధాన కార్యదర్శి కర్నేవార్ భీమేష్, రామకృష్ణ, రాజు, వెంకటేష్, గజానంద్ పాల్గొన్నారు.



సోయా కొనుగోలుకు కొర్రీలు..!

- పంటకాలం ముగిసిందని కేంద్రప్రభుత్వం నిరాకరణ
- మార్కెట్‌లో అర్ధాంతరంగా నిలిపివేసిన అధికారులు
- గత్యంతరం లేక ప్రయివేటుకు విక్రయిస్తున్నరైతులు
- దక్కని కనీస మద్దతు ధర..అన్నదాతలకు తీవ్ర నష్టం

జిల్లాలో సోయా కొనుగోళ్లు నిలిచిపోయాయి. ప్రారంభమైన కొన్ని రోజులకే నిలిచిపోవడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పంటకాలం ముగిసిపోవడంతో కొనుగోళ్లు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో మార్కెట్‌కు విక్రయం కోసం పంటను తీసుకొచ్చిన రైతులకు అధికారుల నిర్ణయంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. కొనుగోళ్లకు తొలుత అనుమతిచ్చిన కేంద్రం.. అనంతరం నిలివేయాలని సూచించడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో తక్కువ ధరకు ప్రయివేటు వ్యాపారులకు విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నష్టాల ఊబిలో కూరుకుపోయిన తమకు తాజాగా కేంద్రం నిర్ణయం మరింత నష్టం చేకూర్చుతోందని చెబుతున్నారు. ఆర్థికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క గతంలో రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేశామని.. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం పంట కొనుగోళ్లు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్ రూరల్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి తర్వాత సోయా పంటను అధికంగా పండిస్తుంటారు. చాలా మంది రైతులు పత్తిలో నష్టం జరిగితే..సోయా పంట కాపాడుతుందనే ఉద్దేశంతో ఈ పంటపై అధికంగా ఆధారపడుతుంటారు. గత ఖరీఫ్ సీజన్‌లో అధికారుల లెక్కల ప్రకారం సుమారు 8లక్షల క్వింటాల్‌ల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు సుమారు 6లక్షల క్వింటాల్‌ల వరకు మార్కెట్‌కు రాగా మరో 2లక్షల క్వింటాల్‌ల వరకు రైతులు ఇండ్లలోనే నిల్వ ఉంచారు. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.4600 ఉండగా ప్రయివేటులో ప్రస్తుతం రూ.4350వరకు పలుకుతోంది. గతేడాది ప్రయివేటులో క్వింటాల్‌కు ఏకంగా రూ.5600 నుంచి రూ.7వేల వరకు పలికింది. ఇదే ఆశతో అనేక మంది రైతులు సోయా పంటను విక్రయించకుండా క్వింటాల్‌ల కొద్దీ ఇండ్లలోనే నిల్వ చేసుకున్నారు. ధర పెరిగిన సమయంలో అమ్ముకోవాలనే ఉద్దేశంతో ఒక్కో రైతు 25 నుంచి 50 క్వింటాల్ వరకు అలాగే ఉంచారు. తీరా మార్కెట్‌లో కొనుగోళ్ల ప్రారంభం రావడంతో అనేక మంది రైతులు లాభం లేదనుకొని మార్కెట్‌కు పంటను తీసుకొచ్చారు. కొన్ని రోజుల పాటు సవ్యంగా సాగిన కొనుగోళ్లు అనంతరం రెండు రోజుల నుంచి పూర్తిగా నిలిచిపోవడంతో అన్నదాతలు అవస్థలు పడాల్సి వస్తోంది.

అర్ధాంతరంగా నిలిచిన కొనుగోళ్లు

తొలుత సోయా కొనుగోళ్లకు ప్రభుత్వం అనుమతిచ్చిందనే కారణంగా అధికారులు మార్కెట్‌లో కొనుగోళ్లు ప్రారంభించారు. కొన్ని రోజుల పాటు సవ్యంగా విక్రయాలు సాగాయి. ఇండ్లలో నిల్వ చేసుకున్న రైతులు పంటను మార్కెట్‌కు రోజువారీగా తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. కానీ కేంద్రప్రభుత్వం పంటకాలం ముగిసిపోయిందనే కారణంగా కొనుగోళ్లు నిలిపివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు మార్కెట్లలో కొనుగోళ్లు నిలిపివేశారు. దీంతో ధర పెరుగుతుందనే ఆశతో ఇంట్లో క్వింటాల్‌ల కొద్దీ సోయా పంటను నిల్వ చేసుకున్న అనేక మంది రైతులకు కేంద్రం నిర్ణయం శరాఘాతంలా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం మార్కెట్లలో కొనుగోళ్లు నిలిచిపోవడంతో అనేక మంది రైతులు గత్యంతరం లేని పరిస్థితిలో క్వింటాల్‌కు రూ.4300చొప్పున ప్రయివేటు వ్యాపారులకు విక్రయించాల్సి వస్తోంది. చాలా మంది వ్యాపారులు రైతుల ఇండ్లు, లేదంటే మార్కెట్‌లో నిల్వ చేసిన కుప్పల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఒక్కో క్వింటాల్‌కు రైతులు రూ.250 వరకు నష్టపోవాల్సి వస్తోందనే ఆవేదన వ్యక్తమవుతోంది.

ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది : టి.విఠల్, రైతు, పొన్నారి



ఎనిమిది ఎకరాల్లో సోయా పంట వేశాను. సుమారు 60క్వింటాల్‌ల వరకు దిగుబడి వచ్చింది. ప్రస్తుతం 25క్వింటాల్‌లు విక్రయించేందుకు మార్కెట్‌ను పంటను తీసుకొచ్చారు. కానీ కొనుగోలు చేయడం లేదు. ఉదయం నుంచి మార్కెట్‌లో నిరీక్షిస్తున్నాను. ప్రయివేటులో విక్రయిస్తే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

తదుపరి ఆదేశాల కోసం వేచిచూస్తున్నాం : ప్రవీణ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం, ఆదిలాబాద్

పంట కాలం ముగిసిపోవడంతో సోయా కొనుగోళ్లను నిలిపివేయాలని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడి పరిస్థితిపై ఉన్నతాధికారులతో చర్చించి కేంద్రానికి నివేదిక పంపిస్తాం. తదుపరి ఆదేశాలు రాగానే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం.

భూకబ్జా అవాస్తవం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

తాను భూకబ్జాకు పాల్పడ్డట్టు స్థానికుల ఆరోపణల్లో వాస్తవం లేదని కౌన్సిలర్ భర్త సతీష్ తెలిపాడు. 2022లో కట్ల కైలాష్ వద్ద శిథిలావవస్థలో ఉన్న ఇల్లును కొనుగోలు చేశానన్నాడు. శిథిలావస్థలో ఉన్న ఇల్లును రిపేర్ చేసుకొని జీవో నెం.76 ద్వారా పట్టాకు దరఖాస్తు చేసుకొని పట్టా పొందానని తెలిపాడు. గిట్టని వారు కొందరు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి



ఆదిలాబాద్‌టౌన్ : విద్యార్థి దశ నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఎంతో అవసరమని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ పద్మభూషన్ రాజు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక భద్రత, ఆర్థిక పురోగతికి డిజిటల్ లావాదేవీలు దోహదపడతాయని పేర్కొన్నారు. డిజిటల్ లావాదేవిలపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఎంతో అవసరమన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా బ్యాంక్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేల కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం భాస్కర ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ జలగం అనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీకి నేడే లాస్ట్

ఆదిలాబాద్‌టౌన్ : రేషన్ కార్డు ఉన్న వారందరు ఈకేవైసీ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే ఈకేవైసీ గడువును అనేక సార్లు పెంచారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో రేషన్ కార్డు ఈకేవైసీ ప్రక్రియను ప్రారంభించారు. అయితే ఆధార్ అప్డేట్ లేని కారణంగా జనాల ఇబ్బందులను గుర్తించి ఫిబ్రవరి 29 వరకు తేదీని పొడగించారు. జిల్లాలో లక్షా91 కార్డు దారులున్నారు. ప్రస్తుతం ఇందులో 80వేలు ఈకేవైసీ పూర్తి అయినట్లు అధికారులు తెలుపుతున్నారు. మిగత వారు కూడా గురువారం సాయంత్రంలోగా చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేసుకోవాలని డీఎస్‌వో కిరణ్ కుమార్ తెలిపారు. సాంకేతిక లోపం కారణంగా బయోమెట్రిక్, ఐరిస్ రాని పక్షంలో వారి వివరాల నమోదుకు డీలర్ల వద్ద ప్రత్యేక రిజిస్టర్లను అందుబాటులో ఉంచామన్నారు. దుకాణాలకు వెళ్లలేని వారి కోసం ఇంటి వద్దకే వచ్చి డీలర్లు ఈకేవైసీ చేస్తారని తెలిపారు.

నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలి

ఇంద్రవెల్లి : హరితహారంలో భాగంగా పంచాయతీలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పంచాయతీ ప్రత్యేకాధికారి రమేష్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని ముత్నూర్, మెండాపల్లి పంచాయతీల్లో నర్సరీ పనులను పర్యవేక్షించారు. ప్రభుత్వం హరితహారంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన నర్సరీలో వంద శాతం మొక్కలను రక్షించాలన్నారు. ప్రతి పంచాయతీలో పది వేల మొక్కలకు తగ్గకుండా పెంచాలని సూచించారు. బెడ్లలో పెంచిన మొక్కలకు నిరంతరంగా నీటిని అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. పాలిథిన్ బ్యాగులలో నిర్దేశించిన నాణ్యమైన మట్టిని నింపాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట కారోబారి ప్రహ్లాద్, ఎఫ్ఏ విట్టల్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు

ఖానాపూర్‌టౌన్ : బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు జన్నారపు విజయలక్ష్మీ, పరిమిలత, పార్టీ పట్టణ అధ్యక్షుడు, పరిమి సురేష్, కార్యకర్త జన్నారపు శంకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరంతా కలిసి బుధవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సమక్షంలో పార్టీలో చేరారు. ఇక నుంచి తామంతా కాంగ్రెస్ విధానాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు.

విప్‌ను ధిక్కరించడం సిగ్గుచేటు

ఖానాపూర్‌టౌన్ : బీఆర్ఎస్ పార్టీ గుర్తుతో గెలిచిన కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మెన్ ఎన్నికల్లో ఇతర పార్టీ అభ్యర్థికి మద్దతు ప్రకటించడం సిగ్గుచేటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజగంగన్న విమర్శించారు. పార్టీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించిన సదరు కౌన్సిలర్లను అనర్హులుగా ప్రకటించాలని పేర్కొంటూ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇలాంటి నమ్మకద్రోహులు ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి చెడ్డపేరు రావడం ఖాయమన్నారు. సదరు కౌన్సిలర్లపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఈయన వెంట బీఆర్ఎస్ నాయకులు కొక్కుల ప్రదీప్, శనిగారపు శ్రవణ్, రాకేశ్ ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

ఇచ్చోడ : బ్యాంకు సేవలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడానికి మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ఎస్‌బీఐ మేనేజర్ నరేష్, ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖర్చుల అవగాహన, సేవింగ్ అకౌంట్, అకౌంట్ ఓపెనింగ్, లావాదేవీలు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ క్రైమ్, లోన్స్ మొదలగు బ్యాంకింగ్ సేవల గురించి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం పనిచేస్తుందని వివరించారు. ఇన్సూరెన్స్‌ల గురించి గ్రామీణ స్థాయిలోనే దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్, కౌన్సిలర్లు వినోద్, సంతోష్, అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రవీణ్ కుటుంబానికి ఎంపీ పరామర్శ

నార్నూర్ : ఇటీవల భూపాలపల్లి జిల్లాలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్ కుటుంబాన్ని ఎంపి సోయం బాపురావ్ బుధవారం రాజులగూడ గ్రామంలో పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు బానోత్ గజానంద్ నాయక్, రాథోడ్ సావిందర్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరిని వరించేనో..?

- నలుగురైదుగురు ఆశావాహులు, ముగ్గురి మధ్యనే పోటాపోటీ







నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఆశావాహులు ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. ప్రభుత్వం నెల రోజుల కిందటే నామినేటెడ్ పోస్టులను రద్దు చేసింది. దశల వారీగా మార్కెట్ కమిటీ పాలకవర్గాలను ఖరారు చేస్తోంది. ఇటీవలే బోథ్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ ఆశావాహుల దృష్టంతా ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీపై పడింది. ఈ మార్కెట్ పరిధిలో ఇంద్రవెల్లితో పాటు నార్నూర్, గాదిగూడ మండలాలొస్తాయి. ఏడాది ఆదాయం కోటి పైచిలుకు ఉంటుంది. అందుకనే ఈ మార్కెట్ చైర్మన్ పదవికి డిమాండ్ అధికంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ మార్కెట్ పదవీ రేసులో నలుగురు నుంచి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా గోండు, అంధ్, ప్రధాన్ తెగల వారు తమకు కేటాయించాలని ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. ఆశావాహులు ఐదుగురు వరకు ఉన్నా పోటీ మాత్రం ముగ్గురి మధ్యనే ఉన్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన తులసీరాం, మెస్రం నాగనాథ్, సిరికొండ మండలం పోచంపల్లికి చెందిన కొట్నాక్ పాండు, అంధ్ ఆదివాసీ తెగ నుంచి ముకాడే ఉత్తం ఆశావాహుల్లో ఉన్నారు. దీంట్లో మెస్రం నాగనాథ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు. ఈయన 2004 నుండి దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయం నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. ఒక సారి కేస్లాపూర్ సర్పంచ్‌గా సేవలు అందించారు. దీంతో పాటు తుడుం దెబ్బలో ఆదివాసుల సంక్షేమానికి పాటుపడుతున్నాడు. కోట్నాక్ పాండు సర్పంచ్‌గా, తుడుందెబ్బ నాయకుడిగా, ఉద్యమకారుడిగా సేవలు అందించారు. వడగావ్‌కు చెందిన తులసీరాం సైతం సర్పంచుగా సేవలందిస్తూ ఉద్యమకారుడిగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోకొచ్చిన ముకాడే ఉత్తం సైతం అంధ్ ఆదివాసి తెగకు చైర్మన్ పదవిని కోరుతున్నారు. వీరిలో కొందరు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గెలుపుకు అహర్నిశలు కృషి చేశారు. అయితే ఎమ్మెల్యే ఆశీర్వాదం ఎవరికి ఉంటుందోనని అందరూ ఉత్కంఠంతో ఎదురుచూస్తున్నారు.

ఆదివాసీకి చైర్మెన్ పదవి దక్కే అవకాశాలు?

ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇప్పటి వరకు ఆదివాసీ తెగకు దక్కలేదు. ఈ సారి దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. 2006లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన సోమాసే వెంకట్‌రావ్‌కు చైర్మెన్ పదవి దక్కింది. 2008 వరకు పదవిలో ఉన్నా పర్సన్ ఇన్చార్జిగా 2009 వరకు ఆ పదవిని పొడిగించారు. ఆ తరువాత పదవిని ఏజెన్సీలోని గిరిజనులకే కేటాయించాలని కొందరు గిరిజన నాయకులు కోర్టులో కేసు వేశారు. అప్పటి నుంచి ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే రేఖా నాయక్ రాథోడ్ వసంత్‌నాయక్‌కు మార్కెట్ చైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఆయన అక్టోబర్ 7, 2016 నుంచి 2019 వరకు చైర్మెన్‌గా ఉన్నారు. మళ్ళీ నబంబర్ 3, 2020 నుంచి నవంబర్ 3, 2021 వరకు ఏడాది పాటు రాథోడ్ మోహన్ నాయక్ పదవిలో ఉన్నారు. ఆ తరువాత 2021 నుంచి 2022 వరకు ఏడాది పాటు నార్నూర్ మండలానికి చెందిన జాదవ్ శ్రీరామ్ నాయక్ చైర్మెన్ పదవిలో ఉన్నారు.

రెండు జిల్లాలకు కొత్త కలెక్టర్లు

- ఆదిలాబాద్‌కు రాజర్షిషా, ఆసిఫాబాద్‌కు స్నేహ శబరీష్
- రాహుల్‌రాజ్, హేమంత్‌బోర్కడే బదిలీ





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో రెండు జిల్లాలకు కొత్త కలెక్టర్‌ను నియామకమయ్యారు. ఆదిలాబాద్ జిల్లాకు రాజర్షి షాను నియమించగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు స్నేహ శబరీష్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది వరకు ఈ రెండు జిల్లాలకు కలెక్టర్లుగా పనిచేసిన రాహుల్‌రాజ్, హేమంత్‌బోర్కడేలను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మెదక్ కలెక్టర్‌గా పనిచేసిన రాజర్షిషాను ఆదిలాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా నియమించగా.. ఇక్కడి కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు మెదక్ కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న స్నేహ శబరీష్‌ను కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా నియమించగా..ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసిన హేమంత్‌బోర్కడేను జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా నియమించింది. మరోపక్క ఆదిలాబాద్ ఆర్డీఓ స్రవంతిని బదిలీ చేసి వరంగల్ ఆర్డీఓగా నియమించగా.. మెదక్ ఆర్డీఓగా పనిచేస్తున్న జి.అంబాదాస్ రాజేశ్వర్‌ను ఆదిలాబాద్ ఆర్డీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే లోక్‌సభ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో వచ్చే ఈ రెండు జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసిందనే ప్రచారం జరుగుతోంది.

పట్టణాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

- నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



నవతెలంగాణ-నిర్మల్

పట్టణ అభివృద్ధికి అధికారులు, కౌన్సిలర్‌లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో 2023-24 బడ్జెట్, 2024-25 అంచనాలు సంబంధించి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్లు కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. వందశాతం ఇంటిపన్ను వసూలు చేయాలని, ఇందుకు కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. బడ్జెట్‌కు సంబంధించి బల్దియాలో పని చేస్తున్న అధికారులు, కౌన్సిలర్‌లు అందరూ అవగాహన కలిగి ఉండాలని, ఖర్చు చేసిన ప్రతి రూపాయి లెక్క పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని సూచించారు. ప్రతి వార్డుల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రతిరోజూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో పట్టణంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల చౌరస్తాలో నిర్మించిన శ్మశాన వాటికలో నీటి వసతి కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కమిషనర్ రాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 29న గురువారం ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఖమర్ హైమద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అవయవదానం మరొకరికి ప్రాణదానం

- రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్
- డిగ్రీ కళాశాలలో అవయవదానంపై అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అవయవదానం మరొకరికి ప్రాణదానమని, విద్యార్థులు దీని గురించి తెలుసుకుంటూ ఇతరులను చైతన్య పరచాలని రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అవయవదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. సరైన సమయంలో అవయవాలు లభించక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అవయవదానంపై అవగాహన లేక ఎవరు కూడా ముందుకు రావడం లేదన్నారు. ఒకరి దానం వల్ల మరొకరికి ప్రయోజనం కలుగుతుందన్నారు. మన శరీరంలో ప్రతి అవయవం ముఖ్యమైనదని, ఏ అవయవం లేకపోయినా కష్టంగా ఉంటుందన్నారు. విద్యార్థులు వీటి గురించి తెలుసుకుంటూ సమాజంలో మరింత చైతన్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిమ్స్ జనరల్ సర్జన్ పాండురంగగౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జంతుశాస్త్రం విభాగం అధిపతి జె.విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, అధ్యాపకులు నర్సింగ్‌రావు, సంతోష్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఇద్దరు మృతి

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని కుచులాపూర్ గ్రామానికి చెందిన దారుట్ల వినోద్(20), సోయం శ్రీహరి(16) ఇద్దరు యువకులు గ్రామ సమీపంలో గల వ్యవసాయ బావిలో బుధవారం ఈతకు వెళ్లి మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు యువకులు కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఇద్దరు కలిసి జక్కుల ఓం ప్రకాష్ అనే రైతు బావిలో ఈత కొట్టడానికి వెళ్లారు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందారు. బావిలో గాలించగా వినోద్ శవం లభించింది. శ్రీహరి శవం ఇంక లభ్యం కాలేదు. విషయం తెలుసుకున్న ఎస్సై ధనశ్రీ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

పాఠశాలలో సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని నారాయణ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత పాల్గొని సైన్స్ ప్రదర్శనను ప్రారంభించారు. జీవితంలో సైన్స్ చాలా ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ గణేష్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును కలిసి వినతిపత్రం అందజేశారు. జీఓ నెంబర్ 3ని చట్టబద్ధత కల్పించాలని, అక్రమంగా సస్పెండ్‌కు గురైన ప్రతాప్ సింగ్‌కు పోస్టింగ్ ఇప్పించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధంగా అమలు చేయాలని కోరారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఆశ్రమచ గురుకుల, కేజీబీవీ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాదవ రవీందర్, సభ్యులు డా.ఇందల్ సింగ్ ఉన్నారు.

శివన్న సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-తాంసి

ప్రజలకు బక్కి శివన్న చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని ధనోర గ్రామంలో బక్కి శివన్న వర్ధంతిని మండల కార్యదర్శి పెద్దింటి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శివన్న ప్రజల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు చేసి దాదాపు ఉమ్మడి మండలంలో 5వేల ఎకరాల భూమిని పేదవాళ్లకు పంపిణీ చేశారన్నారు. వచ్చే గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గ్రామాల్లో సీపీఐ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు, బికేఎంయూ వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు అర్దంకి రమేష్, ధనోర గ్రామ శాఖ కార్యదర్శి మేకల రవి, మహిళా సంఘం నాయకురాలు జంగు, రామక్క, అర్కా రుకుంబాయి, ఆశాబాయ్, దువాస నాగన్న, మేకల నారాయణ ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పొట్టపెల్లి-కే గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.20 లక్షలతో వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు బీజేపీ పార్టీ నాయకులు బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కృషితో రూ. 20లక్షలతో సీసీ రోడ్డు మంజూరైనట్టు నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, బీజేపీ మండల ఇన్‌చార్జి భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు పొలాస గోవర్ధన్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మెంగు అనిల్, అల్లూరి రాజు, భీమ్‌రెడ్డి, నాగుల రాజు, అఖిల్ పాల్గొన్నారు.

దోపిడీకి పాల్పడుతున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ కార్మికుల వేతనాల్లో కోతలు విధిస్తూ దోపిడీకి పాల్పడుతున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కార్మికులకు వేతనాలు చెల్లించటం లేదని మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఏడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పెషేంట్ కేర్ కార్మికులకు జీఓ ఎంఎస్ నంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి ప్రతి నెల అకౌంట్‌లో రూ.12093 వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ రూ.11 వేలు ఇస్తూ రూ. 1093 దోచుకుంటున్నారన్నారని ఆరోపించారు. పీఎఫ్ ప్రతి నెల ప్రతి కార్మికుని ఖాతాలో రూ. 3023 జమ చేయాలి కానీ రూ. 800 నుండి రూ.1600 లోపు జమ చేసి మిగతా డబ్బులు దోచుకుంటున్నారన్నారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ స్పందించి వచ్చే నెల తేదీ 6 లోపు జీవో ప్రకారం వేతనాలు పీఎఫ్, ఈఎస్ఐ కార్మికులకు ఇవ్వకపోతే విధులు బహిష్కరించి సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.ముజీబ్, కార్మికులు ఇమ్రాన్ ఖాన్, రాము, ఏక్బాల్, సంజీవ్, రవీందర్ రాథోడ్, ఖదీర్ అలీం, రాజేందర్ సింగ్ ఉన్నారు.



మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

- చైర్మెన్‌గా చిన్నం సత్యం, వైస్ చైర్మెన్‌గా సంతోష్



నూతనంగా ఎన్నికైన చైర్మెన్‌తో ఎమ్మెల్యే బొజ్జు పటేల్, కౌన్సిలర్లు

నవతెలంగాణ-ఖానాపూర్ టౌన్

ఖానాపూర్ పురపాలక సంఘం కుర్చీ హస్తగతమైంది. మున్సిపల్ చైర్మెన్‌గా చిన్నం సత్యం, వైస్ చైర్మెన్‌గా కావలి సంతోష్ ఎన్నికయ్యారు. 12 మంది కౌన్సిల్ సభ్యులున్న మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన 9 మంది కౌన్సిలర్లు పాల్గొని కొత్త చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికకు మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు సభ్యులు గైర్హాజరైనారు. కాంగ్రెస్‌కు చెందిన 9వ వార్డు కౌన్సిలర్ చిన్నం సత్యంను చైర్మెన్‌గా, బీఆర్ఎస్ ఒకటో వార్డు కౌన్సిలర్ కావలి సంతోష్‌ను వైస్ చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన ఈ ఎన్నికకు గౌరవ అతిథిగా ఎమ్మెల్యే వెడ్మబొజ్జు హాజరయ్యారు. ప్రిసైడింగ్ అధికారిగా జడ్పీ సీఈఓ గోవింద్ వ్యవహరించారు.

ప్రజల కోసం పనిచేస్తాం

తనపట్ల నమ్మకంతో ఉన్న పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాని కొత్తగా ఎన్నికైన చైర్మెన్ చిన్నం సత్యం అన్నారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్థానికంగా ఉన్న కూడా అప్పటి చైర్మెన్ నాలుగేండ్లు ఎలాంటి పనులు చేయించ లేకపోయారని గుర్తు చేశారు. గత చైర్మెన్ పని తీరు బాగా లేనందునే ఆయనపై అవిశ్వాసం పెట్టామని తెలిపారు. తమ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు చేయిస్తానన్నారు. తాను చైర్మెన్‌గా ఎన్నిక కావడానికి సహకరించిన సహచర కౌన్సిలర్లు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఖానాపూర్ అభివృద్ధికి పూర్తి సహకారం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నిక విషయంలో కొందరు ఎన్నో అవాంతరాలు సృష్టించినా చివరికి ఏది సత్యమో అదే గెలిచిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఖానాపూర్ నూతన మున్సిపల్ చైర్మెన్ ఎన్నిక అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పదవిలో ఉన్నామని ప్రజలను విస్మరిస్తే పాతాలానికి తొక్కేస్తారని హెచ్చరించారు. పట్టణ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఖానాపూర్ ప్రాంతం వెనుకబాటు నుంచి బయట పడటానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. గత చైర్మెన్ పని తీరు బాగా లేదని పాలక సభ్యులు అవిశ్వాసం పెడితే పాలనతో ఎలాంటి సంబంధం లేని కొందరు వ్యక్తులు దుర్బుద్ధితో అడ్డుకునే యత్నం చేశారని విమర్శించారు. కొత్తగా ఎన్నికైనా చైర్మెన్, వైస్ చైర్మెన్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో తమ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం, వైస్ చైర్మెన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు కిషోర్ నాయక్, తొంటి శ్రీనివాస్, జన్నారపు లక్ష్మీ, నాయిని స్రవంతి, పరిమి లత, ఫౌజీయా పాషా, అఫ్రీనా ఖానం, నాయకులు కడార్ల గంగనర్సయ్య, హమానుల్లా ఖాన్, జన్నారపు శంకర్, పోలం పెల్లి చింటూ, మడిగెల గంగాధర్ పాల్గొన్నారు.

జ్వరంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

- ప్రధానోపాధ్యాయుడు, ఏటీడబ్ల్యూఓలే కారణమంటూ ఆరోపణ
- రిమ్స్ ఎదుట ఆదివాసీ సంఘాల రాస్తారోకో
- న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్
- ట్రాఫిక్‌కు అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మామిడి గూడ ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న తొడసం మహేశ్వరీ అనే విద్యార్థినీ మృతి చెందింది. విద్యార్థి మృతికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఏటీడబ్ల్యూఓలే కారణమంటూ ఆదివాసీ సంఘాల నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగారు. బుధవారం రిమ్స్ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. కొన్ని గంటల పాటు తమ నిరసన వ్యక్తం చేయాగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. ప్రధానోపాధ్యాయుడు, ఏటీడబ్ల్యూఓలను సస్పెండ్ చేయడంతో పాటు బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ జీవన్ రెడ్డి అక్కడి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడేందుకు యత్నించిన ఫలితం లేకుండా పోయింది. అనంతరం అక్కడికి ఐటీడీఏ డీడీ దీలిప్ కుమార్ వచ్చి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలతో పాటు ఘటనపై పూర్తి విచారణ చేయిస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.



నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐదు రోజులుగా తనకు జ్వరం ఉందని విద్యార్థి ప్రధానోపాధ్యాయుడికి చెప్పిన పట్టించుకోలేదన్నారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి రిమ్సుకు తరలించారని, చికిత్స పొందుతూ బుధవారం మరణించిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు, ఏటీడబ్ల్యూఓ నిర్లక్ష్యం కారణంగానే ఆదివాసీ విద్యార్థి మరణించిందని ఆరోపించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఐటీడీఏ ద్వారా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆశ్రమ పాఠశాలపై పర్యవేక్షణ పెంచాలన్నారు.



రిమ్స్ ఎదుట రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

24 గంటల్లోనే విద్యుత్ వాహనం దగ్ధం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎలక్ట్రికల్ ద్విచక్రవాహనం కొనుగోలు చేసిన 24 గంటల వ్యవధిలోనే కాలిపోయిన ఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. బేలా మండలానికి చెందిన సుశాంత్ అనే వ్యక్తి నాగ్‌పూర్‌లో సోమవారం ఎలక్ట్రికల్ బైక్ కొనుగోలు చేశాడు. మంగళవారం రాత్రి పట్టణంలోని టీచర్స్ కాలనీకి వెళ్తున్న క్రమంలో వాహనం నుంచి పొగలు రావటాన్ని గమనించి బైక్ దిగి చూశాడు. ఒక్కసారిగా మంటలు చేలరేగాయి. నడిరోడ్డుపైనే బైక్ పూర్తిగా కాలిపోయిందని బాధితుడు పేర్కొన్నాడు. బండి కొన్న 24 గంటల్లోనే దగ్ధమైనట్లు బాధితుడు తెలిపాడు. కాగా ఈ విషయాన్ని వాహనం కొనుగోలు చేసిన కంపెనీ యాజమాన్యానికి బాధితుడు సమాచారం అందించారు. దింతో కంపెనీ వారు నూతన వాహనం ఇస్తామని చెప్పారని తెలిపాడు.

శాంతి భద్రతలకే కార్డన్ సెర్చ్



నవతెలంగాణ-లక్ష్మణచాంద

శాంతిభద్రతల కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నమని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని బోరిగాం గ్రామంలో బుధవారం డీఎస్పీ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బోరిగాం తండాలో అక్రమంగా నిల్వచేసిన సారా, తయారీలో వినియోగించే 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతల కోసం కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి సూచించారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో స్వాధీనం చేసుకున్నారు. పెండింగ్ చలాన్లు ఉంటే వెంటనే చెల్లించి సహకరించాలి కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణచందా, సోన్ ఎస్సైలు శ్రీకాంత్, రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఆర్డీఓగా అంబదాస్ రాజేశ్వర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇందులో. భాగంగా ఆదిలాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీఓ) బి.స్రవంతి వరంగల్‌కు బదిలీ కాగా ఆమె స్థానంలో మెదక్ ఆర్డీఓగా పనిచేస్తున్న జి.అంబదాస్ రాజేశ్వర్ నియమాకమయ్యారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు విగ్రహాల ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఉమ్రి గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో హనుమాన్ విగ్రహాల ప్రతిష్టాపన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో గోపూజ, గురు వందనం, మంగళ హారతి వంటి పూజలు నిర్వహించారు. గురువారం విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-నిర్మల్

ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. బుధవారం పరీక్షలకు హాజరైన విద్యార్థులు వారివారి హాల్ టికెట్లను పరిశీలించుకున్నారు. నిమిషం ఆలస్యం నిబంధన కారణంగా అర గంట ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను తనిఖీ చేసిన అనంతరం లోనికి అనుమతించారు. కాగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా బుధవారం మొదటి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 6,999 మందికి గాను 6,465 మంది హాజరయ్యారని, 534 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురామ్, అధికారులున్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉట్నూర్

సోంజీ వార్డెన్ జ్ఞాపకార్థం పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఎండ కాలంలో ప్రజలు జంతువులు, పక్షుల కోసం ఇంటి వద్ద నీటితొట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, ప్రధాన్ సంఘం మండల అధ్యక్షులు మెస్రం కేశవ్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓకు సన్మానం



నవతెలంగాణ-తాంసి

ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన గడ్డం మోహన్ రెడ్డిని బుధవారం మండల బీఆర్ఎస్ నాయకులతో పాటు కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆకుల భూమయ్య కోటపల్లి మండలానికి బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో నిర్మల్ జిల్లా నుండి మోహన్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో విధులు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, జెడ్పీటీసీ రాజు, సూపరింటెండెంట్ రవీందర్, ఎంపీటీసీలు నరేష్, అశోక్, రేఖ రఘు, కన్వీనర్ అరుణ్, నాయకులు రమణ, ఉత్తం, వినోద్ రెడ్డి ఉన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్, అక్షర పాఠశాల, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులతో వివిధ రకాల సాంకేతిక పరికరాలను ఉపయోగించి విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలను ఇచ్చారు. రోబోటిక్ హ్యాండ్, స్పేస్ స్టేషన్, విండ్‌మిల్, స్ట్రీట్ లైట్, సోలార్ సిస్టమ్, ఎర్ పోలుష్యన్, ఫోటో సింథసిస్ వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అంతకు ముందు పాఠశాలలో విజ్ఞాన శాస్త్రం బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, శిశు మందిర్ ప్రధానాచార్యులు సారథి రాజు, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, అక్షర పాఠశాల డైరెక్టర్ జారికొటే సుభాష్ పాటిల్, లిటిల్ ఫ్లవర్ ప్రిన్సిపల్ నజీబ్, కరస్పాండెంట్ దిగంబర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో, ఆధునిక సాంకేతిక యుగంలో ముందుకు దూసుకెళ్లాలని ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన రంగోలి చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు వెళ్లిన నాయకులు సచివాలయంలో కలిసి ఆదిలాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ఆయనకు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

కుటుంబ విలువలు నేర్పాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యార్థులకు పాఠశాలల్లో చదువుతో పాటు కుటుంబ విలువలు కూడా నేర్పాలని కాగజ్‌నగర్ టౌన్ సీఐ శంకరయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఆత్మీయ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల కారణంగా ఇంటి పెద్దలు పిల్లలకు కుటుంబ విలువల గురించి చెప్పేవారని, నేడు ఉమ్మడి కటుంబాలు లేకపోవడం, పెళ్లిళ్ల కాగానే విడిపోయి వేర్వేరుగా ఉంటున్న కారణంగా పిల్లలకు కుటుంబ విలువలు, బంధుత్వాలు, బంధాల గురించి చెప్పే వారు లేరన్నారు. కేవలం పాఠశాలల్లో చదువుకే ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా వారు కుటుంబ విలువలు పాటించడం లేదన్నారు. ఈ దిశగా ప్రయత్నం చేస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాధారేష్మి జయన్, అకడమిక్ డీన్ లింగాల శ్రీధర్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి ఎం హేమలత, ఎఓ కె.అవినాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా బోధన సులభతరంగా ఉండాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన సులభతరంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా బుధవారం ఏఎంఓ శ్రీనివాస్, రూమ్ టు రీడ్ జిల్లా లీడ్ జెన్నిఫర్, ఎంఎన్ఓ అంజయ్యతో కలిసి జిల్లాలోని తిర్యాణి మండలంలోని గంభీరావుపేటలో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, గుడిపేటలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పిల్లల అభ్యాసన ఫలితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు వినూత్న పద్ధతుల ద్వారా విద్యాబోధన చేయాలని తెలిపారు. ధ్వని గుర్తింపు, అక్షర గుర్తింపుతో పాటు చదవడం, రాయడం, చదివినది అర్థం చేసుకునేలా పిల్లలకు వివరంగా బోధించాలని సూచించారు. రూమ్ టు రీడ్ వారు అందించిన కథల పుస్తకాలలోని కథల గురించి వివరించడంతో పాటు విద్యార్థులతో వర్క్ బుక్స్‌తో సాధన చేయించాలన్నారు.

ఆలస్యంగా రావడంతో అనుమతి నిరాకరణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఒక్క నిమిషం నిబంధన వర్తిస్తున్న నేపథ్యంలో మొదటి రోజు జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పరీక్ష రాయనున్న ఇద్దరు విద్యార్థులు పదినిమిషాలు ఆలస్యంగా రావడంతో వారిని అధికారులు అనుమతించలేదు. ఆత్రం జైతు, వసాకే భీంరావ్ ఇద్దరు విద్యార్థులు 10:12 నిమిషాలకు ఒకరు, 10:15 నిమిషాలకు మరొకరు సెంటర్ వద్దకు చేరుకున్నారు. అధికారులు అనుమతి లేదని చెప్పడంతో కాసేపు అక్కడే ఎదురు చూసి తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. విద్యార్థులు 9 గంటల కంటే ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అధికారులకు అనుమతించాలని ఉన్నప్పటికీ నిబంధనలు అమలులో భాగంగా అనుమతించలేకపోవడంతో కొంత ఇబ్బంది పడ్డట్టు తెలిసింది.

నూతన మండల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-దహెగాం

మండలకేంద్రంలో మండల టీయూటీఎఫ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీయూటీఎఫ్ రాష్ట్ర సంఘం బాధ్యులు, ఎన్నికల అధికారి పోచయ్య, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ఎన్నికల పరిశీలకులు శాంతికుమార్ పాల్గొని మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవధ్యక్షుడిగా ఎల్.నారాయణ, అధ్యక్షుడిగా కె.జయేందర్, సహాధ్యక్షులుగా ఆర్.శివకుమార్, కె.శారద, ప్రధాన కార్యదర్శిగా బి.మహేష్, సంయుక్త కార్యదర్శులుగా ఎం.సదానందం, టి.సాహితి, ఆర్థిక కార్యదర్శిగా డి.తులసీరాం, కార్యదర్శులుగా కె.వంశీ, పి.శ్రీనివాస్, డి.రాజేష్, కె.ఇందిర, ఎ.సతీష్, పి ప్రవీణ్, సీహెచ్ సాయితేజ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై శక్తివంచన లేకుండా పనిచేస్తామని కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

మార్చ్ 8న మహిళలకు పలు క్రీడా పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి ఏరియాలోని మాదారం, గోలేటి ఆఫీసర్స్ క్లబ్, గోలేటి సింగరేణి పాఠశాల మైదానంలో మహిళలకు పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చ్ 4న మాదారంలోని కమ్యూనిటీహాలులో సాయంత్రం నాలుగు గంటలకు, 5న గోలేటి టౌన్‌షిప్‌లోని గోలేటి ఆఫీసర్స్ (జీటీసీఓఎ) క్లబ్‌లో, 6న గోలేటిలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో సాయంత్రం నాలుగు గంటల నుండి మహిళలకు పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళాలు ఆట, పాట, సాంస్కృతిక పోటీల్లో పాల్గొనేందుకు బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంటులో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

మార్చి 1 నుండి గృహజ్యోతి పథకం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 18 జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు మార్చి 1 నుండి గృహజ్యోతి పథకం అమలు చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వాసుదేవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి, అర్హులైన వారికి మార్చి 1 నుండి ఈ పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు జీరో బిల్ అందించడం జరుగుతుందన్నారు. అర్హులై ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోకుండా, ప్రజాపాలన దరఖాస్తులో ఏవైనా వివరాలు సరైనవి లేకపోయినా, లబ్ది పొందక పోయినా తమ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం , మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నెంబర్, తెల్ల రేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్ కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. సమర్పించిన దరఖాస్తు ధ్రువీకరించిన తర్వాత నమోదు కోసం పంపిస్తారని, అర్హత కలిగిన వారి వివరాలను విద్యుత్ శాఖలో సవరించి జీరో బిల్ అందించడం జరుగుతుందని, ఒక వేళ దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నట్లయితే దరఖాస్తు పరిశీలన అయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసూలుపై చర్యలు తీసుకోరని తెలిపారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చింతలమానేపల్లి


మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రగతి నివేదికలను తెలియజేశారు. మండలంలో సీసీ రోడ్లు, మిగతా అభివృద్ధి పనులు మండల ప్రజా పాలనాధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లోని అధికారులు ఇష్టానుసారంగా పనులను ప్రారంభిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులకు సమాచారం ఇస్తునే పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రామకృష్ణ, జెడ్పీటీసీ శ్రీదేవి, కో ఆప్షన్ సభ్యులు నాజీమ్ హుస్సేన్, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ వైద్యం అందేనా?

• వేధిస్తున్న సిబ్బంది కొరత • డాక్టర్ లేక సిబ్బందితోనే వైద్యసేవలు

ప్రభుత్వ ఆస్పత్రిల్లోనే చికిత్స చేయించుకోవాలంటూ ఒక పక్క ప్రభుత్వం ప్రచారం చేస్తున్న దానికి తగ్గట్టుగా సిబ్బంది నియామకంపై దృష్టి సారించడం లేదు. దీంతో మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో కింది స్థాయి సిబ్బందియే సేవలు అందిస్తున్నారు. గిరిజనుల కోసం పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వాలు వారి ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదు. ఏండ్లుగా పీహెచ్‌సీల్లో వైద్యులు, సిబ్బంది కొరత ఉన్న భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో గిరిజనులకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మారుతుంది.



కెరమెరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నవతెలంగాణ-కెరమెరి

నూతన జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి పలు సందర్భాల్లో జిల్లాను సందర్శించిన నాయకులు గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం, వసతులు కల్పిస్తామని హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడం లేదు. అందుకు నిదర్శనమే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి. ఈ ఆస్పత్రిలో మూడు, నాలుగు నెలలుగా వైద్యులు లేరు. ఆడ పీహెచ్ సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యునికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. సదరు వైద్యుడు ఆడ ఆస్పత్రిలోనే విధులు నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో కెరమెరి ఆస్పత్రి వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వం కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి పథకాలు ప్రారంభించినప్పటి నుంచి ప్రభుత్వ అస్పత్రులకు తాకిడి విపరీతంగా పెరిగింది. కానీ అందుకు తగ్గట్టుగా వైద్యులు లేక పోవడంతో ఉన్నవారిపై పనిభారం పెరగడంతో అంతంత మాత్రంగానే సేవలు అందిస్తున్నారు. ఇద్దరు వైద్యులు విధులు నిర్వహించాల్సిన ఆస్పత్రిలో ఒక్క వైద్యున్ని కూడా నియమించకపోవడంతో గిరిజనులకు నాణ్యమైన వైద్యం అందడం లేదు.

52 గ్రామాల వారికే దిక్కు.

మండలంలోని సుమారు 52 గ్రామాల ప్రజలు వైద్య కోసం మండల కేంద్రంలోని ఆస్పత్రిపై ఆధారపడుతారు. ఒక వేళ మెరుగైన చికిత్స అవసరముంటేనే జిల్లా ఆస్పత్రికి తరలిస్తారు. దీంతో ఆస్పత్రికి వైద్యం కోసం పెద్ద సంఖ్యలో రోగులు, గర్భిణులు వస్తుండడంతో హాస్పిటల్ కిక్కిరిసిపోతోంది. పీహెచ్‌సీలో ఒక్క వైద్యుడు లేకపోవడంతో రోగులు, గర్భిణులకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదు. ప్రసవాలు చేయడానికి, చికిత్స అందించేందుకు సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో వైద్యం అంతంత మాత్రంగానే అందుతోంది.

ప్రసవాల్లో భేష్

నెల రోజుల వ్యవధిలో సుమారు 15 నుంచి 20 వరకు ప్రసవాలు పీహెచ్‌సీలో జరుగుతాయి. మండలంలోని పేద మహిళలు ప్రయివేటుకు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. సరిపడా స్టాఫ్ నర్సులు లేకపోవడం, ఓపీ, పరీక్షలు చేయడానికి కూడా వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్నారు. 24 గంటలు పని చేసే ఆస్పత్రిలో అవసరానికి అనుగుణంగా సిబ్బందిని నియమించకపోవడంతో తమపై పనిభారం పడుతుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బందితో పాటు ఇదే పీహెచ్‌సీపై ఆధారపడిన 52 గ్రామాల గిరిజనులకు కష్టాలు తప్పడం లేదు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

ఇక్కడి పీహెచ్‌సీలో సరిపడ్డ సిబ్బంది లేకపోవడంతో వైద్యం అందించలేకపోతున్నారు. ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేరు. నలుగురు స్టాఫ్ నర్సులకు గాను ఒక్కరే ఉన్నారు. లాబ్ టెక్నిషియన్ ఖాళీగా ఉంది. ఫార్మాసిస్ట్ ఒకరు ఉండగా, హెల్త్ అసిస్టెంట్ ముగ్గురు ఉన్నారు. అయిన రోజు ఆస్పత్రికి వచ్చే రోగులకు వీరు సేవలు అందిస్తున్నారు. అత్యవసర కేసులు మాత్రం ఎలా చేయాలని ప్రశ్నించారు. పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియామించి గిరిజనులకు ప్రభుత్వం అందుబాటులోకి తెవాలని కోరుతున్నారు.

మండలంలో ఏడు సబ్ సెంటర్లు

మారుమూల గ్రామాల గిరిజనులకు ప్రభుత్వ వైద్యం చేరువ అవ్వాలని పట్నాపూర్, సాంగ్వి, మోడీ, సుర్ధపూర్, గోయాగాం, దేవపూర్, పరందోలి సబ్ సెంటర్లలో ఒప్పంద ప్రాతిపదికన ఎంఎల్ హెచ్‌పీలను నియమించింది. వీరి నియామకంతో సాధారణ జబ్బులకు గ్రామాల్లోనే చికిత్స అందించి మందులు అందించేవారు. ఇటీవల ప్రభుత్వం నర్సింగ్ ఆఫీసర్ నియమాకాలు చేపట్టగా సాంగ్వి, మోడీ, సుర్ధపూర్ సబ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నర్సిగ్ ఆఫీసర్‌గా ఎంపికైనారు. దీంతో ఈ మూడు సబ్ సెంటర్లు ఖాళీ అవ్వడంతో పేదలకు ప్రభుత్వ వైద్యం అందకుండా పోయింది.



వైద్యం కోసం వచ్చిన జనం



వైద్యులు లేక ఖాళీగా ఉన్న కుర్చీ

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్ అన్నారు. బుధవారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3న జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని, కుమరంభీమ్ ఆసిఫాబాద్‌ను పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలు 57 వేల 362 మంది ఉన్నారని, వీరందరికీ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 672 కేంద్రాలు ఏర్పాటు చేశామని, 78 మంది సూపర్‌వైజరులు, 22 మొబైల్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో వ్యాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 3న వ్యాక్సినేషన్ కానీ పిల్లల కోసం 4, 5 తేదీలలో ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా 100 శాతం కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, విద్యాశాఖ పరీక్షల కమిషనర్ ఉదయ్ బాబు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. సిద్ధార్థ పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తున్నాం..



నవతెలంగాణ-సిర్పూర్(టి)

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఇటీవల రెండు పథకాలు ప్రారంభించగా మంగళవారం మరో రెండింటిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారని మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి అన్నారు. బుధవారం బస్టాండు చౌరస్తాలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మీ స్కీం ద్వారా రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి స్కీం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరో రెండు పథకాలు త్వరలోనే ప్రారంభించి పేదలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షెకిల్ మాట్లాడుతూ ఇతర పార్టీలు కేవలం అధికార దాహంతో పేదలతో ఓటు వేయించుకొని కాలంగడిపే పార్టీలని, కాంగ్రెస్ పేదల గురించి ఆలోచించే పార్టీ అని, దీనికి నిదర్శనమే గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సఫలమయ్యే విధంగా పరిపాలన కొనసాగించిందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కి దేశ రాజకీయ పగ్గాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో లెండుగురె శంకర్, సమీర్, రమేష్, రాకేష్, తిరుపతి, రవి, ఇప్ప రవిశంకర్ పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

నవతెలంగాణ-జైనూర్

పిల్లల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని లిటర్‌స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల ద్వారానే వెలికి తీయొచ్చని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మంచి స్నేహభావం ఉంటే విద్యార్థులు చదువులో ఉన్నతస్థాయిలో ఎదుగొచ్చని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధ్యాయులు చెప్పిన విద్యను చాలా శ్రద్ధగా చదివితే వారి జీవితాలు మార్చవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలలో వచ్చే ప్రతి విద్యార్థికి ఉన్నత విద్యనందించడంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సైన్స్ ద్వారా నేటి సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయని కొనియాడారు. సైన్స్ ద్వారానే చంద్రయాన్-3, ఇస్రో లాంటి శాస్త్రవేత్తలకు ఎంతో పేరు వచ్చిందని గుర్తించారు. సైన్స్ ద్వారానే ఏపీజే అబ్దుల్‌కలాం లాంటి శాస్త్రవేత్తలు నేటి సమాజంలో ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పాఠశాలలో చంద్రయాన్, ఇస్రో ప్రాజెక్టు పూర్తిచేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



చంద్రయాన్, ఇస్రో ద్వారా భారతదేశానికి ఎంతో గౌరవమచ్చిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మంచి విద్యనందించినందుకు అభినందించారు. అనంతరం జాతీయ సైన్స్ డే సందర్భంగా లిటిల్‌స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ విద్య బోధిస్తున్న చౌహాన్ ఉపేందర్‌ను ఎంపీ సోయం బాపురావు, జైనూర్ సీఐ అంజయ్యకుమార్, సిర్పూర్(యు) ఎస్ఐ రాజు, మండల విద్యాధికారి కుడిమెత సుధాకర్ పాఠశాల యాజమాన్యంతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొట్నాక దౌలత్‌రావు, జిల్లా నాయకులు ఆత్రం భీంరావు, ఉపాధ్యాయులు మోపత్‌రావు, లిటిల్‌స్టార్ పాఠశాల యజమాని డాక్టర్ ఆసిఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్రి ఉద్యోగికి తోటి ఉద్యోగుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కౌటాల మండలం మొగఢ్‌ధగడ్ గ్రామానికి చెందిన అగ్రి ఫీల్డ్ ఉద్యోగికి తోటి ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. ప్రయివేట్ కంపెనీలో ఫీల్డ్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న ఎల్ములె తిరుపతి ఈ నెల 9న విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో మోటారు సైకిల్ అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ తిరుపతి హైదరాబాద్‌లో చికిత్స చేయించుకొని ఇటీవలే స్వగ్రామానికి వచ్చాడు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడం, పూర్తిగా కోలుకునేందుకు ఇంకా ఆరు నెలల సమయం పడుతుందని తెలిసిన కాగజ్‌నగర్ అగ్రి అసోషియేషన్ సభ్యులు రూ. 81,904, ఆసిఫాబాద్ అగ్రి అసోషియేషన్ సభ్యులు రూ.18,600 మొత్తం రూ. 1,00,504లను బుధవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ అగ్రి అసోషియేషన్ అధ్యక్షులు మేకల సంతోష్, ఆసిఫాబాద్ అధ్యక్షులు కవ్వల మహేందర్, సభ్యులు అనిల్, దోమల వెంకటేష్, సత్యవన్ పాల్గొన్నారు.



నూతన ఆలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని కర్జెల్లి గ్రామంలో నూతన ఆలయ కమిటీని బుధవారం గ్రామస్తులు ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నిజాడి గణేష్, అధ్యక్షుడిగా చౌదరి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాగుమరి వైకుంఠం, ప్రధాన కార్యదర్శిగా బుజాడి రాజు, కోశాధికారిగా చౌదరి సంతోష్, ఉపాధ్యక్షుడిగా జునుగరి మోహన్, సహాయ కార్యదర్శులుగా చౌదరి సంతోష్, నాయిని తిరుపతి, మీడియా ఇన్‌చార్జి సమీయోమ్ శివాజీ రాజుతో పాటు వెలువులని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తెలిపారు.

పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-దండేపల్లి

పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏది లేదని బాగా చదివి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ దుర్గం మహేశ్వర్ అన్నారు. బుధవారం లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో సీనియర్ విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి, ఇంటర్ చాలా కీలకమైన దశ విద్యార్థులకు ఏ రంగంలో ఆసక్తి ఉంటే వాటినే ఎంపిక చేసుకోవాలని సూచించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. వీడ్కోలు సమావేశం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని భావోద్వేగాలకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ పాఠశాల కమిటీ చైర్మన్‌లు తిరుపతి, రమాదేవి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏజీఎంను సన్మానించిన అధికారులు

నవతెలంగాణ-నస్పూర్



ఏజీఎం (ఎడ్యుకేషన్) నికోలస్ శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చిన సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం(పర్సనల్) పి అరవింద్ రావు, ఇతర అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అరవింద రావు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం పర్సనల్‌గా పనిచేసే పదోన్నతిపై కార్పొరేట్ వెళ్లిన నికోలస్ ఎడ్యుకేషన్ విభాగంలో అనేక మార్పులు తీసుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎం ఎస్ రాజేశ్వర్, డీవై పీఎంలు ఎస్ రాజేశ్వరరావు, ఎం రాజేష్, దేవేందర్‌రెడ్డి, కార్పొరేట్ డీవై ఎఫ్‌ఎం కాంతారావు, సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడుకిరణ్ కుమార్, సీనియర్ పీఓ పి కాంతారావు పాల్గొన్నారు.

ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు ప్రోత్సహించాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్

రుణ సదుపాయం కల్పించడం ద్వారా వివిధ రంగాలలో ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించినట్లవుతుందని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో యూబీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రిటైల్ ఎక్స్పో-2024 కార్యక్రమానికి రామగుండం ఆర్‌ఎఫ్‌సీఎల్ సీజీఎం సుధీర్ కుమార్ ఝా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఆర్‌ఓ డీజీఎం అపర్ణారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతితో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ అందించే వివిధ రిటైల్ లోన్ ఉత్పత్తుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెగా రిటైల్ ఎక్స్పో-2024ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా విద్యా రుణాలు, గృహ రుణాలు, తనఖా రుణాలు, ఎంఎస్‌ఎంఈ., వ్యవసాయం, రిటైల్ సీఏఎస్‌ఏ డిపాజిట్లకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రఖ్యాత బిల్డర్లు, కార్ డీలర్లు, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ల ద్వారా సదుపాయాలపై వివరించడం జరిగిందని, జిల్లా ప్రజలు బ్యాంకు ద్వారా అందజేసే పథకాలపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఆర్‌ఓ. డీజీఎం మాట్లాడుతూ తమ బ్యాంక్ ద్వారా గత 105 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తుందని, తక్కువ వడ్డీ రేటుతో అందించే పథకాలలో అత్యుత్తమమైనదని తెలిపారు. 8.35 శాతంతో గృహరుణాలు, 8.80 శాతంతో వాహన రుణాలు, 8.70 శాతంతో ఎలక్ట్రిక్ కార్ రుణాలు, స్వదేశీ విద్య కోసం రూ.7.50 లక్షల వరకు ఎలాంటి భద్రత లేకుండా విద్యా రుణం, విదేశాల్లో



చదువుకోవడానికి ఎంపిక చేసిన ప్రముఖ సంస్థల కోసం రూ.40 లక్షల కొలేటరల్ ఉచిత విద్యా రుణం, 11.25 శాతం నుండి ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ, డీఆర్‌హెచ్‌లు మురళీకృష్ణ, వై.సురేశ్, ఏజీఎం పి.శ్రీరామ్, ఎంఎల్‌పీ, ఆర్‌ఎల్‌పీ అధినేతలు వికాస్‌కుమార్, మారుతి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్మాస్ కాంతయ్య కార్యదర్శి చిలువేరు వైకుంఠం పాల్గొన్నారు.

మహిళల రక్షణకు భరోసా 'సఖి కేంద్రం'

బాలికలు, యువతులు, మహిళల రక్షణకు భరోసాగా సఖి కేంద్రం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా బాలికలు, యువతులు, మహిళలకు రక్షణ కల్పించి, పోలీసు, వైద్య ఆరోగ్య, న్యాయ శాఖల సమన్వయంతో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లైంగిక వేధింపులు, గృహహింసకు గురైన మహిళలకు ఆశ్రయం కల్పించడంతో పాటు సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా మహిళలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. బాలికలు, యువతులకు సమాజంలో ఎదురయ్యే వేధింపులపై తగు నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏలకవ్వ ఆశ్రమాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల బాలల పరిరక్షణ అధికారి ఆనంద్, సఖి కేంద్రం పరిపాలన అధికారి శ్రీలత పాల్గొన్నారు.



తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా విశిష్ట సేవలు

తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి హబ్ లో జరిగే పరీక్షలు, రేడియాలజీలో జరిగే ఎక్స్రే, మామోగ్రం సేవలు, సిబ్బంది వివరాలు పరిశీలించారు. అనంతరం రాజీవ్‌నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఆస్పత్రి రిజిస్టర్లు, బయోమెట్రిక్ అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు హబ్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మాతా శిశు కేంద్రం, బస్తీ దవాఖానాల ద్వారా 28 రకాల వైద్య పరీక్షలకు సంబంధించి 29 వేల 858 మంది నుండి 52 వేల 45 రక్త నమూనాలు సేకరించి 93 వేల 261 పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రక్త నమూనాలను నిర్ణీత సమయంలోగా పరీక్షించి నివేదికను సంబంధిత ఆసుపత్రికి అందించాలని ఆదేశించారు. అనంతరం హబ్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ప్రగతి నివేదికలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ హెడ్ డా.బి.సృజన, డా.ఎస్.షాలిని, మేనేజర్ నామాల వెంకటేష్, రేడియోగ్రాఫర్ వి.ప్రసూనలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.రమేష్, డీఈఓ జి.వివేక్ పాల్గొన్నారు.



నర్సరీల నిర్వాహణలో నిర్లక్ష్యం తగదు

- జర్మనేషన్ వంద శాతం ఉండాలి
- గ్రీన్ నెట్ నీడలు ఏర్పాటు చేయాలి
- డీఆర్‌డీఓ క్రిష్ణ



నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీల వారిగా ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వాహణలో నిర్లక్ష్యం తగదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి క్రిష్ణ హెచ్చరించారు. వేసవి ఎండలు ముదురుతున్నందున ఎప్పటికప్పుడు నీటి తడులు ఇవ్వాలని ఆదేశించారు. నర్సరీల్లో మొక్కల జన్మరేషన్ 100 శాతం కన్పించాలని సూచించారు. బుధవారం మండల పరిధి కుందారం, ఇందారం, షెట్‌పల్లి గ్రామ పంచాయతీలను ఆయన సంధర్శించారు. స్థానిక ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ గౌడ్, ఈజీఎస్ ఏపీఓ వెంకటేశ్వర్లుతో కలిసి కుందారం శివారు చెరువులో ఏర్పాటు చేస్తున్న ఫిష్‌పాంట్ పనులు పరిశీలించారు. స్థానిక నర్సరీ నిర్వాహణలో అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన నర్సరీ బెడ్ల మధ్య గడ్డి మొలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా షెట్‌పల్లి, ఇందారం గ్రామ పంచాయతీల పరిధిలో గల నర్సరీలను పరిశీలించిన ఆయన వేసవి ఎండల నుండి మొక్కలను కాపాడుకోవడం కోసం గ్రీన్ నెట్ నీడలు ఏర్పాటు చేయాలని స్థానిక పంచాయతి కార్యదర్శి, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఇందారం గ్రామ శివారులో చేపట్టిన ఈజీఎస్ పనుల నిర్వాహణలో దూరభారం ఏర్పడిందన్న కూలీల అభ్యర్థన మేరకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో కూలీలను తరలించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నిర్దేషిత కూలీ రేటు పొందే విధంగా సమయానుగుణంగా పనుల నిర్వాహణలో పాల్గొనాలని సూచించారు.

విద్యార్థినిలకు పరీక్షా ప్యాడ్లు జామెట్రి బాక్సులు అందజేత



నవతెలంగాణ-మందమర్రి

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పరీక్షా ప్యాడ్లు జామెట్రి బాక్సులు అందజేసారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినిలకు బుధవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ నేతృత్వంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, జామెట్రి బాక్సులు అందజేశారు. అర్జున్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రానున్న పరీక్షా సమయంలో చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధించాలని మరెన్నో విజయాలు అధిరోహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క విద్యార్థికి అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, ఏల్పుల కిరణ్, ఒరుగంటి సురేందర్, సాయి, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ ఎన్నిక వాయిదా

నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల పరిషత్ ఉపాధ్యక్షుని ఎన్నిక వాయిదా పడినట్లు మండల ప్రత్యేక అధికారి, ఎన్నికల అధికారి చిన్నయ్య తెలిపారు. మండల పరిషత్ సభ్యులు ముగ్గురిలో ఇద్దరు మాత్రమే హాజరుకాగా ఉపాధ్యక్షుడు ఎన్నిక వాయిదా వేస్తూ తీర్మానించినట్లు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ జారీచేసిన వివరాల మేరకు గురువారం ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులకు సమాచార నిమిత్తం తీర్మానం కాపి అందజేయనున్నట్లు తెలిపారు.

బీమా చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-జైపూర్

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ద్వారా రూ.438 ఇన్సూరెన్స్ పొందిన కుటుంబాల వారికి బుధవారం బీమా చెక్కులను ఎస్‌బీఐ మేనేజర్ ప్రతీక యాదవ్ అందజేశారు. భీమారం ఎబీఐ బ్రాంచ్ నుంచి గోస్కుల లక్ష్మణ్, జలం పెల్లి రమేష్ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు విజయ్, అజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-జైపూర్

మండలంలోని ముదిగుంట గ్రామపంచాయతీ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన స్నేహ ఫౌండేషన్ సైకిళ్లు పంపిణీ చేశారు. దూర భారంతో పాఠశాలకు హాజరవుతున్నట్లు గుర్తించిన ఆరుగురు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని ఆ ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది కేవీ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మనుగడ కొనసాగిస్తూ విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-నస్పూర్

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అన్నారు. బుధవారం డీఐఈఓ శైలజకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 18 మండలాల్లో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న వేళ ఆర్టీసీ బస్సులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా బస్సులు ఉదయాన్నే పంపించాలని కోరారు. అలాగే పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం, ఫ్యాన్ ఏర్పాటు, మెడికల్ బృందాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు ఈదునూరి అభినవ్, గర్ల్స్ కన్వీనర్ నవ్య, సానియా, గాయత్రి, యాసిన్ పాల్గొన్నారు.

భయంతో కాకుండా బాధ్యతతో పరీక్షలు రాయాలి

పదవ తరగతి విద్యార్థులందరూ పరీక్ష రాసేటప్పుడు భయంతో కాకుండా బాధ్యతతో పరీక్షలు రాయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అన్నారు. బుధవారం మంచిర్యాలలోని పలు పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాలే కాకుండా చదువులో కూడా ముందుంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడం కోసం ఈ టాలెంట్ పరీక్షా ఉపయోగపడుతుందని తెలిపారు. అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ పరీక్ష విద్యార్థుల్లో భయాందోళనకు గురికాకుండా ముందుగా ప్రిపరేషన్ కావడానికి ఉపయోగపడుతుందని, ర్యాంకులు కాకుండా విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను బయటకు తీయడం కోసం ఉపయోగపడుతుందని కాబట్టి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణతలు సాధించాలని కోరారు.

ఆర్కే-1ఏ సమ్మక్క సారక్క గద్దెల వద్ద తిరుగువారం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఆర్కే-1ఏ పాలవాగు సమీపంలో గల సమ్మక్క సారక్క గద్దెల వద్ద బుధవారం తిరుగువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి జీఎం మనోహర్ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ ఆర్కే-1ఏ గని వద్ద సమ్మక్క సారక్క జాతర 21 నుంచి 24 వరకు దిగ్విజయంగా జరుపుకున్నటువంటి సందర్భంగా తిరుగువారం కార్యక్రమాన్ని గద్దెల వద్ద నిర్వహించుకున్నారు. ఈ జాతరకు సహకరించిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్, మిషన్ భగీరథ ఇంజనీర్లకు ముఖ్యంగా పోలీస్ డిపార్ట్మెంట్ శాంతి భద్రత విషయాలలో ఇతరత్రా విషయాలలో ఎంతో సహకరించారని కొనియాడారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, అలాగే అన్ని యూనియన్లకు సంబంధించిన నాయకులకు పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటుజీఎం రాజేశ్వర్ రెడ్డి, ఎఐటీయూసీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, ఆర్కే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్కే-1ఏ గని మేనేజర్ జయంత్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్, సోషల్ డిటెక్టివ్ సెల్ కమిటీని బుధవారం స్థానిక సూపర్ బజార్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో చైర్మన్ డాక్టర్ రాజలింగు మోతె, వైస్ చైర్మన్ దుర్గం వెంకటస్వామి సభ్యులను ప్రకటించారు. కన్జ్యూమర్ రైట్ ప్రొటెక్షన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాదాసు శ్రీకాంత్ యాదవ్, కన్జ్యూమర్ రైట్ ప్రొటెక్షన్ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కెలోత్ బాలు, జనరల్ సెక్రటరీ వుల్లంగుల సదానందం, సోషల్ డిటెక్టివ్ సెల్ జిల్లా అధ్యక్షులు దుస్స ఆదిత్య కుమార్ ఎన్నుకున్నారు.అనంతరం కౌన్సిల్ చైర్మన్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడానికి,అవగాహన కల్పించడానికి పోలీసు,మీడియా,ప్రజలకు ఉమ్మడి వేదికగా కౌన్సిల్ పనిచేస్తుందన్నారు. హక్కుల కోసం కౌన్సిల్ సభ్యులు పనిచేయాలని ఆయన సూచించారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బుధవారం కరీంనగర్‌లో మంత్రిని కలిసిన అనంతరం పలు విషయాలు చర్చించుకున్నారు. అనంతరం ఆర్టీసీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజుల కమలాకర్, ఆర్టీసీ డ్రైవర్ రామిళ్ళ మురళి ఉన్నారు.

నిలకడగా సీఎంపీఎఫ్ వడ్డీరేటు


- రెండేండ్లుగా నష్టపోతున్న కార్మికులు

నవతెలంగాణ-జైపూర్

బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న 4 లక్షల మంది కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్‌ఫండ్ 7.6 శాతం వడ్డీ రేటు ఇవ్వాలని ప్రతిపాధించగా ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల్లో పని చేస్తున్న 6 కోట్ల మంది కార్మికులకు 8.25 వడ్డీ రేటు ప్రతి పాధించింది. ఈ క్రమంలో 4 లక్షల మంది కార్మికులకు ఇచ్చే సీఎంపీఎఫ్ వడ్డీ రేటు ఈపీఎఫ్‌ఓవడ్డీ రేటుకు తక్కువ.. ఫలితంగా ఈపీఎఫ్‌ఓ చెల్లించే వడ్డీ రేటుతో పోల్చిచూస్తే సీఎంపీఎఫ్ సభ్యులు నష్టపోతున్నారు. ఇటీవల సీఎంపీఎఫ్ ట్రస్టు బోర్డు ఏర్పాటు చేసిన 180వ సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సభ్యులకు 7.6 శాతం వడ్డీ రేటు ప్రతిపానపై అంగీకారం కుదిరింది. దీనిని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం పంపనున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే ప్రతిపాదన 7.6 శాతం వడ్డీ రేటుతో నిర్ణయించగా అదే కొనసాగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా వర్తింపజేశారు. 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈపీఎఫ్‌ఓ ఏర్పాటు చేసిన 35వ సమావేశంలో 6 కోట్ల మంది కార్మికులుక 8.25 శాతం వడ్డీ రేటును సిఫారస్ చేసింది. ఈ క్రమంలో సీఎంపీఎఫ్ వడ్డీ రేటు తగ్గివుండటం కార్మికులకు నష్టాన్ని చేకూర్చుతుంది. బొగ్గు కార్మికుల పట్ల ప్రభుత్వం, యాజమాన్యం చిన్న చూపు చూపడం బాధాకరమని కార్మికులు పేర్కొంటున్నారు. కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌ను బలోపేతం చేయడం కోసం గత కొన్నేండ్లుగా కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీల బోర్డు లాభాపేక్షతో దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలో రూ.726.67 కోట్లు స్వల్పకాలిక డిబెంచర్ల రూపంలో పెట్టుబడి పెట్టిడం కార్మికుల నష్టాన్ని చేకూర్చిందని కార్మికులు, కార్మిక సంఘాలు విమర్శిస్తున్నారు. కార్మికులు కష్టపడి సంపాదించి కూడబెట్టిన డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టకూడదని ఇదివరకే ధర్మకర్తల మండలి హెచ్చరించినట్లు కార్మికులు పేర్కొంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం రిస్క్‌తో కూడిన వ్యాపారం అని తెలిసి కూడా కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీల బోర్డు కార్మిక సంఘాల సలహాలు పట్టించుకోకుండా లాభాలు ఆర్జించాలనే ఉద్దేశ్యంతో దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ షేర్లతో పెట్టుబడి పెట్టిందని కార్మికులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో కొంత కాలం తర్వాత సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేపట్టిన విచారణలో దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ మోసానికి పాల్పడిందని వెల్లడవడంతో సదరు ఫైనాన్స్ కంపెనీపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా బాంబే స్టాక్ ఎక్స్చేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ లిస్టు నుండి ఈ కంపెనీ తొలగించింది. ఈ విధంగా దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ మోసం కారణంగా బొగ్గు గని భవిష్యత్తు నిధిపై తీవ్రమైన ప్రభావం పడుతుందని కార్మికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దేశానికి అవసరమైన బొగ్గు, విద్యుత్ ఉత్పత్తికి ప్రధాన వనరు అయినటువంటి బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వంతో పాటుబొగ్గు యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్న ఆరోపనలు విన్పిస్తున్నాయి. ఈ కారణంగా సీఎంపీఎఫ్ వడ్డీ రేటు గత రెండు సంవత్సరాలుగా నిలకడగా కొనసాగుతున్నందున కార్మికులకు జరుగుతున్న అన్యాయం పట్ల బొగ్గు యాజమాన్యాలు, కేంద్ర ప్రభుత్వం సీఎంపీఎఫ్ ఫండ్ బలోపేతం చేస్తూ వడ్డీ రేటుతో పాటు పెన్షన్ పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

సొంత లాభం కోసం కార్మికులకు నష్టం

విశ్రాంత సింగరేణి ఉద్యోగి వేణుమాధవ్



కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీల బోర్డు తమ సొంత ప్రయోజనం కోసం కార్మికులకు సంబంధించిన డబ్బు రూ. 726.67 కోట్లు దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలో పెట్టుబడి పెట్టింది. లాభాపేక్షతో కార్మికుల డబ్బును పెట్టుబడి పెట్టిన సదరు కంపెనీ మోసం చేయడంతో ట్రస్టీల నిర్వాకంతో కార్మికులు నష్టపోవల్సి వచ్చింది. రక్తాన్ని చెమటగా మార్చి పొగు చేసుకున్న కార్మికుల డబ్బును ఈ విధంగా నష్టపోయిన తీరు పట్ల స్పందించి సదరు కంపెనీ నుండి పెట్టుబడి పెట్టిన డబ్బును తిరిగి రాబట్టాల్సిన అవసరాన్ని గుర్తించాలి. అంతే కాకుండా ఈ సంఘటనతో కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఎప్పటికప్పుడు బలహీన పడుతుండటంతో కార్మికులకు వడ్డీ రేటు తగ్గించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలు, బొగ్గు యాజమాన్యాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో బొగ్గు కార్మికులతో పాటు పెన్షన్‌దారుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

IN THE COURT OF HONOURABLE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT MANCHERIAL
O.S. No.378 OF 2023

Between:
Bollena Bheemaiah ...Plaintiff

//AND//

The Tahasildar, Mandamarri and another ... Defendant

To
To whom so ever it may concern.

Whereas the above named plaintiff has filed the above suit for declaration of status. The said suit stands posted to on: 19-4-2024 for appearance.

Hence, if any person/s has/have any interest in the above case, may appear before the Court on: **19-4-2024 at 10-30 A.M.,** either in person or through an advocate duly authorized, and to answer the claim. Failing which, the matter will be heard and determined according to law.

// BY the Order of Court//

Sd/-
Chitla Ramesh
Advocate, Mancherial
Cell No.984906676

Date: 28.2.2024
Place: Mancherial

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

నవతెలంగాణ-ఉట్నూర్



ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోనిప్రభుత్వ అస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. నార్మల్, సీజరిన్ ప్రసూతి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్



నార్నూర్ మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్‌ను జన్మదిన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఎంపి సోయం బాపురావ్, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు యునిస్ అక్బాని శాలువాతో సన్మానించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. పంచాయతీ అభివృద్ధికి గజానంద్ నాయక్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తారని కొనియాడారు. సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రూపావతి న్యానోబా పుష్కర్, పిఎసిఎస్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే, ఎంపిటిసి పరమేశ్వర్, రాథోడ్ సుమన్, అన్నాభావు సాతే మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు ఫెరోజ్ ఖాన్, ప్రశాంత్, బాబాఖాన్, సయ్యద్ ఖాసిం, రాథోడ్ సుభాష్ పాల్గొన్నారు.

మార్చ్ 4న ఆదిలాబాద్‌కు ప్రధాని మోడీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటన ఖరారైంది. ఇందులో భాగంగా మార్చ్ 4న ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నట్లు ఆదిలాబాద్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నవతెలంగాణతో తెలిపారు. బహిరంగ సభ కోసం జన సమీకరణ ఏర్పాట్ల కోసం గురువారం ఆదిలాబాద్‌లో సన్నాహక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. తొలిసారిగా మోడీ జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ నుండి బేల వరకు రూ.360 కోట్ల అంచనా వ్యయంతో అంతరాష్ట్ర రహదారి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే వివిధ అభిటబౌద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం. మార్చ్ 4న ఉదయం 09.20 గంటలకు నాగ్‌పూర్ ఏయిర్ పోర్టుకు నుంచి ప్రధాని మోడీ 10.20కి ఆదిలాబాద్ హెలి ప్యాడ్‌కు చేరుకుంటారు. ఇక 10.30 నుంచి 11 గంటల వరకు వివిధ పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం 11.10 నిమిషాలకు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 .15 నిమిషాలకు హెలి ప్యాడ్ నుంచి నాందేడ్ వెళ్లిపోనున్నారు. 1.10 గంటలకు మహరాష్ట్ర నాందేడ్ ఏయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్ పర్యటన కమలం శ్రేణుల్లో జోష్ నింపనుంది.

కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం

నవతెలంగాణ-బేల

మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో మరో రెండు పథకాలను అమలు చేయడం పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాల అమల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాలను అమలు చేస్తోందన్నారు. తాజాగా మరో రెండు పథకాల అమలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పేద మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలును హర్షిస్తున్నామన్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా తమ ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండావార్, మాజీ మార్కెట్ చైర్మన్ వామన్ వాంఖడే, మాజీ ఎంపీపీ బాపురావ్ హుల్కె, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు ఘన్‌శ్యామ్, నాయకులు విలాస్ పాటిల్, శంకర్ బొక్రె, రాజు, మాజీ సర్పంచ్ రూప్‌రావ్ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవికి నగేష్ దరఖాస్తు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోసం ఆ పార్టీ ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్ పోటీలో ఉన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపదాస్ మున్షీతో పాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత గల కార్యకర్తగా ఉన్న తనకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.

సృజనాత్మకత వెలికితీయడానికే సైన్స్‌ఫెయిర్



ఆదిలాబాద్‌టౌన్..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్‌ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని డీఈఓ ప్రణీత పేర్కొన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పరిష్కరించుకొని పట్టణంలోని సరస్వతినగర్ ఉన్నత పాఠశాలలో ఉపన్యాస, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దీనికి డీఈఓ ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలను తిలకిస్తూ వివరాలను అడిగి తెలుసుకొని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఏఎంఓ శ్రీకాంత్, సీసీ రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

తాంసి : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్, ఫుడ్ ఫెస్టివల్ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ రాజు, ఎంపీడీఓ మోహన్ రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మొదటగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా మానవుని శరీర అవయవా భాగాల పని తీరును విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఈ లాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లోని నైపుణ్యం గుర్తించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, ఎంపీటీసీ నరేష్, డా. శ్రావ్య, ఎస్ఎంసీ చైర్మెన్ విలాస్, నాయకులు అరుణ్ కుమార్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ఉట్నూర్ : జాతీయ సైన్స్ డేను మండలంలోని లక్షెట్టిపేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల భయాన్ని తొలగించుకుంటూ నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ రాథోడ్ ప్రకాష్, ఉపాధ్యాయులు వీరేందర్, బంకట్ లాల్, లాల్‌శావ్, బాపూరావు, భూమేష్, ఓంప్రకాష్, గోపాల్, పీడీ మధుసూదన్, జైవంత్ రావు, సక్కు బాయి, కళావతి, ఆర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో సైన్స్ పరికరాలతో ప్రయోగాలు చేసి ప్రదర్శించారు. మండలంలోని కస్తూర్బా పాఠశాలలో చిత్ర లేఖన పోటీలను నిర్వహించారు. దేశంలో సైన్స్, శాస్త్ర వేత్తల గురించి విద్యార్థులకు వివరించారు.

నార్నూర్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో సైన్స్ మేళాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జామడ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, తాడిహత్నూర్ గ్రామంలోని సేవా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌తో పాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేసి వివరించారు. అనంతరం పాఠశాలలో బోధిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చినప్ప రెడ్డి, నెహ్రూ, పిడి విశ్వనాథ్, ప్రయివేట్ పాఠశాల కరెస్పాండెంట్ ఉమాజీ జాదవ్, పాఠశాల సిబ్బంది హరిచంద్, మల్కు ఉన్నారు.

కాగజ్‌నగర్ : సైన్స్ పట్ల విద్యార్థులలో ఆసక్తి పెంపొందించేందుకు సైన్స్‌ఫేర్ కార్యక్రమాలు దోహదపడుతాయని జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పలు ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్‌ఫేర్ కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక పెట్రోల్‌పంపు జెడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులు చేసిన బోధనోపకరణాలు, సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సైన్స్ అంటే విద్యార్థులలో ఉన్న భయం తొలగిపోవాలని, తరగతి గదులలో కూడా ఇలాంటి ప్రయోగాలను విద్యార్థులతో చేయించాలని సూచించారు. దీనికి ముందు విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరాజయ్య, సైన్స్ ఉపాధ్యాయులు మామిడాల తిరుపతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. లక్ష్మినరసింహం, అధ్యాపకులు రాజేశ్వర్, డి జనార్దన్, టి దత్తాత్రేయ, దేవేందర్, వెంకటేశం, రోజ్‌మేరి, కృష్ణవేణి పాల్గొన్నారు.

రాస్పెల్లిలో జాతీయ సైన్స్ దినోత్సవం

కాగజ్‌నగర్‌రూరల్ : రాస్పెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుకూరు సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ నిరూపణలకు, వాస్తవాలకు సత్యాలకు, దైనందిన జీవితంలో వాస్తవంతో కూడి ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ ప్రాజెక్టులు ప్రయోగాలను ప్రదర్శించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాసరావు, ఇందారపు ప్రకాష్, దివ్యశ్రీ, మహిపాల్, రవికుమార్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని ఎల్లూరు ఆశ్రమ పాఠశాల, మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన విజ్ఞాన శాస్త్రానికి చేసిన సేవలను, విజ్ఞానశాస్త్రం ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మళ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో విజ్ఞాన మేళా నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల సీఆర్‌టీలు తిరుపతి, దేవ్‌రావు, విజేష్, సుగుణ, ఉపాధ్యాయులు యాదగిరి, నాగేష్, లక్ష్మి, భారతి, సుజాత, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపల్లిలో విద్యార్థులు తయారుచేసిన బోధనోపకరణాలను సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ద్వారా జరిగే అభివృద్ధి, కృషి చేసే శాస్త్రవేత్తలను పరిచయం చేయడమే జాతీయ సైన్స్ దినోత్సవం ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రావు, స్వరూప, లావణ్య, ఓంప్రకాష్, సుగుణ, శ్రీలత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాల : సీవీ రామన్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కౌటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ్‌సింగ్ అన్నారు. జాతీయ దినోత్సవం సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసినంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు సైన్స్‌పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంచందర్, రమేష్, శ్యాంరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలతో పాటు వడూర్ జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో..



నేరడిగొండలో..

ఇంటర్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం



ఆసిఫాబాద్‌లో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ బొర్కడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించి పరీక్ష నిర్వహణపై సూచనలు, సలహాలు చేశారు. జిల్లా కలెక్టర్ బొర్కడ హేమంత్ జిల్లా కేంద్రంలోని పీటీజీ సెంటర్, కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్ ను, రెబ్బెన జూనియర్ కళాశాల సెంటర్‌లను డీఐఈఓ శైతం శంకర్, డెక్ సభ్యుడు రాజయ్య, స్థానిక ఎస్పై చంద్రశేఖర్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రాల్లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎస్పీ సురేష్ కుమార్ తనిఖీ చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ 4745, ఒకేషనల్ 880 మొత్తం 5625 మంది విద్యార్థులకు గాను జనరల్ 4521, ఒకేషనల్ 798 మంది హాజరయ్యారన్నారు. మొత్తం 306 మంది గైర్హాజరయ్యారని డీఐఈఓ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 19 కేంద్రాలలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించామని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని పేర్కొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షకు 230 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 17 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.

కౌటాల : బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో జనరల్, ఒకేషనల్ విద్యార్థులు కలిపి 24 మంది గైర్హాజరైనట్టు సీఎస్ బాలకిషన్‌రావు తెలిపారు. తెలుగు పరీక్షకు 156 మందికి గాను 11 మంది గైర్హాజరై 145 మంది హాజరయ్యారు. హిందీ పరీక్షకు 82 మందికి గాను 82 మంది హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులో 137 మంది విద్యార్థులకు గాను 13 మంది గైర్హాజరై 124 మంది హాజరైనట్టు ఆయన తెలిపారు.

సిర్పూర్(టి) : ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ముగిసినట్టు చీఫ్ సూపరింటెండెంట్ రమేష్ తెలిపారు. పరీక్షకు మొత్తం 404 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 395 మంది హాజరయ్యారు. తొమ్మిది మంది గైర్హాజరైనట్టు, పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌళిక సదుపాయాలు కల్పించినట్టు తెలిపారు. గురువారం జరిగే ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల పరీక్ష సమయానికి పరీక్ష కేంద్రానికి రావాలని సూచించారు.

ఆదిలాబాద్‌టౌన్ : ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 10 వేల 424 మంది విద్యార్థుల కోసం 30 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు రాయడానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రయాణికులు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి పరీక్ష ప్రారంభం కాగా అరగంట ముందు నుంచే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం లోనికి అనుమతించారు. కాగా పట్టణంలోని ఆయా పరీక్ష కేంద్రాలను డీఐఈఓ రవీందర్ కుమార్ పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లాలో 10224 మొత్తం విద్యార్థులు ఉండగా ఇందులో 9690 మంది విద్యార్థులు హాజరు కాగా 734 మంది గైర్హాజరయ్యారని డీఐఈఓ రవీందర్ కుమార్ తెలిపారు. ఇందులో జనరల్ విద్యార్థులు 9314 మంది ఉండగా 8701 మంది హాజరు కాగా 613 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. ఓకేషనల్‌లో 1110 మంది విద్యార్థులు ఉండగా 989 మందిహజరు కాగా 121 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ప్రతి కేంద్రంలో తాగు నీటితో పాటు వైద్య సిబ్బందిని నియమించామన్నారు. మాస్ కాపియింగ్‌కు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమైన సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు)ను కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలను పరిశీలించి, విద్యార్థుల హాజరు, సీసీ కెమెర, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటించాలి సూచించారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి రవిందర్, ప్రిన్సిపల్ ఉన్నారు.

ఉట్నూర్: ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో ఆరు కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై మోహన్ భద్రత ఏర్పాటు చేశారు.

ఇంద్రవెల్లి : మండల కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో 307 మంది విద్యార్థులు హాజరు కాగా, 62 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్ సుపరిండెంట్ ధనరాజ్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

తాంసి : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. 448 మంది విద్యార్థులకు గాను 12 మంది గైర్హజారైనట్లు ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. పోలీస్ సిబ్బంది పరీక్ష కేంద్రం వద్ద పర్యవేక్షించారు.



ఆదిలాబాద్‌టౌ..



తాంసిలో..



ఆసిఫాబాద్..

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రానికి చెందిన సిపిఐ నాయకుడు, మాజీ వార్డ్ సభ్యుడు షేక్ షాకిర్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హర్షద్, జునైద్, సాహిద్, తాహిర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమూద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం సోనాల మండలం కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్, తెలంగాణ కాంగ్రెస్ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్, పోతారెడ్డి, మహేందర్, అనీష్, రమేష్, అంకత్, రవి, గుడాల శేఖర్, విజయభాస్కర్‌రెడ్డి, గాజుల పోతన్న పాల్గొన్నారు.

5లోపు జీతాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ప్రతినెల 5వ తేదీ లోపు జీతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఖమర్ హైమద్‌ను కార్యాలయంలో మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సభ్యులతో కలిసి బుధవారం కలిశారు. శాలువాతో ఆయనను సత్కరించారు. అనంతరం పీఎఫ్‌ను వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ

నవతెలంగాణ-జైనూర్

గ్రామాభివృద్ధికి కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని ఎంపీ సోయం బాపురావు అన్నారు. బుధవారం సిర్పూర్(యు) మండలంలోని పంగ్డీ, దేవుడుపల్లి, జైనూర్ మండలంలోని రాంనగర్ గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు.

టైలర్స్ డేను అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



టైలర్స్ డేను అధికారికంగా నిర్వహించాలని మేరు సంఘం మండల అధ్యక్షుడు రామగిరి అశోక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్ శివాలయంలో టైలర్స్ డే సందర్భంగా మేరు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు డేని అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని కోరారు. కార్పొరేట్ రంగం పెరుగుతున్న నేపథ్యంలో మేరు కులస్తులకు వృత్తి పని కోల్పోవాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం మేరు వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కు విజయ్, రాపర్తి పోషన్న, రాచర్ల సత్యనారాయణ, నాగరాజు, శేఖర్, సురేష్, నరసింహులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



షూటింగ్ బాల్ క్రీడకు గాను జిల్లా స్థాయి ఖేలో ఇండియా సెంటర్‌ను స్థానిక ఆదర్శ క్రీడా పాఠశాలలో డీటీడీఓ, జిల్లా ఇన్‌చార్జి క్రీడల అధికారిణి రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షూటింగ్ క్రీడలో మెలకువలు పొందడానికి ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలోని క్రీడాకారులు సెంటర్‌ను ఉపయోగించుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సెంటర్ అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కోచ్ కడ్తల రాకేష్, ఏసీఎంఓ ఉద్ధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనా రెడ్డి, ఏటీఓ రాము, వామన్, పీడీ మధుసూదన్, కోచులు విద్యాసాగర్, అరవింద్, తిరుమల, యాదగిరి పాల్గొన్నారు.

బెంగాళీలకు ఎస్సీ హోదా కల్పించాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ వినతి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

బెంగాల్ నుంచి వలస వచ్చి స్థిరపడిన నామ శూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్‌ను కోరారు. బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం పలువురు బెంగాళీలతో కలిసి హైదరాబాద్‌లోని జాతీయ ఎస్సీ కమీషన్ ప్రాంతీయ కార్యాలయంలో డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1971లో బంగ్లాదేశ్ నుండి బెంగాళీలు శరణార్థులుగా వచ్చి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని స్థిరపడిన వేలాది మంది నామశూద్ర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో నామశూద్రులను ఎస్సీలుగా గుర్తించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా నామశూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను విన్నవించారు. సుదీర్ఘకాలంగా బెంగాలీలు ఎస్సీ హోదా కోసం పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో వీరికి ఎస్సీ కులంగా పరిగణించి ఎస్సీ హోదాలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా నామ శూద్రులను ఎస్సీల్లో చెర్చేలా కమీషన్ చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి మేరుకుల సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. టైలర్స్ డే సందర్భంగా బుధవారం మార్కెట్‌లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ తమ్మిశెట్టి విజయ్, మంద తిరుమల్, గంప ఆంజనేయులు, గుడ్ల శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ మేరు కమిటీ ఆధ్వర్యంలో కుల దైవం జతగిరి శంకర్ దాసమయ్యా చిత్రపటానికి పులా మాల వేసి కేక్ కట్ చేశారు. మేరు సంఘం అధ్యక్షుడు రాయబారపు వెంకన్న మాట్లాడుతూ టైలర్స్ డే జరుపుకోవడం ఆనందంగా ఉందని ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పెద్ద సంఖ్యలో టైలర్స్ రావడం సంతోషకరమైన విషయం అన్నారు. కార్యక్రమంలో మేరు సంఘం ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రవీందర్, కోశాధికారి మామిడిశెట్టి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు గట్ల సారంగపాణి, గంగన్న, కర్నే వెంకన్న, గజనాల రాజనర్సు, మామిడిశెట్టి శ్రీనివాస్, మార్కెట్ టైలర్స్, వ్యాపార యజమానులు మహిళలు పాల్గొన్నారు.

కాసిపేట : సోమగూడెం భరత్‌కాలని చౌరస్తాలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కుట్టు మిషన్ రూపకర్త విలియన్స్‌హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యమంలో టైలర్స్ యాజమానులు ఆడెపు పరమేశ్వర్, మాటేటి రాజమొగిళి, టైలర్ వర్కర్స్ సూరం రాజీరెడ్డి, శేఖర్, రవీందర్, స్థానికులు శేఖర్, తిరుపతి, పున్నం పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్


నవతెలంగాణ-నస్పూర్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని డీఐఈఓ శైలజతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా జిల్లాలో పరీక్షల నిర్వహణకు 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పరీక్షలకు 6 వేల 63 మంది జనరల్, 1 వేయి 132 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా మొదటి రోజున 5 వేల 672 మంది జనరల్, 1 వేయి 39 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అనంతరం డీసీపీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి మిమ్స్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

జన్నారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కరిమల ప్రయివేటు జూనియర్ కళాశాలలో, రెండు చోట్ల, ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాలను, బుధవారం జన్నారం ఎస్సై పి.సతీష్, తహసీల్దార్ రాజా మనోహర్‌రెడ్డి, వేరువేరుగా తనిఖీలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 153 మంది విద్యార్థులకు గాను 145 మంది విద్యార్థులు హాజరు కాగా 8 మంది గైరాజరయ్యారు. కరిమల ప్రయివేటు జూనియర్ కళాశాలలో, ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రంలో మొత్తం 200 మంది విద్యార్థులకు గాను 190 మంది విద్యార్థులు హాజరుకాగా పదిమంది గైరాజరైనట్లు, కళాశాల ప్రిన్సిపల్, లక్ష్మణ్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పరీక్ష పూర్తయిందని ఎస్ఐ పి సతీష్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారన్నారు..

దండేపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఎనిమిదిన్నరకే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. ఇతరులు ఎవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించకుండా ఇన్‌చార్జి ఎస్ఐ పాల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది ప్రతి విద్యార్థి హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు మొత్తం 227 మంది విద్యార్థులకు గాను 221 హాజరయ్యారని ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ శోభ తెలిపారు.

కాసిపేట : మండల కేంద్రంలోని కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మొదటి రోజు ఇంటర్ ఫస్ట్‌ఇయర్ పరీక్షలతో ప్రారంభయ్యాయి. ఇంటర్ జనరల్‌లో 166 మంది విద్యార్థులకు 163 విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఇంటర్ ఒకేషనల్లో 42 మందికి విద్యార్థులకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. మొత్తం 208 మంది విద్యార్థులకు 203 హాజరు కాగా ఐదురుగు విద్యార్థులు గైర్హాజరయ్యారు.



నస్పూర్



దండేపల్లి



జన్నారం



దండేపల్లి

మంజూరు ఒక చోట... నిర్వహణ మరో చోట

- గిరిజనుల ఫిర్యాదు తో రెవెన్యూ అధికారులు విచారణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్



మీ సేవా నిర్వాహకుల ఆగడాలు మితి మీరుతున్నాయి. వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న మీ సేవా నిర్వాహకులు అందిన కాడికి దండుకుంటున్నారు. పట్టణంలోని ఎంజీ రోడ్‌పై లైబ్రరీ పక్కన నిర్వహిస్తున్న మీ సేవ కేంద్రం వాస్తవంగా బాలాజీ నగర్‌లో నిర్వహించాల్సి ఉంది. కానీ కొన్నేండ్లుగా దీనిని ఎంజీ రోడ్‌లోని ఒక జిరాక్స్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. కుల, ఆదాయ, డిపెండెంట్ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజలకు అవసరమైన పత్రాల జిరాక్స్‌లు అక్కడే తీసుకోవడం, నోటరీలు అక్కడే సిద్ధంగా ఉండడంతో ఒకే చోట పనులు అవుతాయనే ఉద్దేశ్యంతో ప్రజలు అక్కడికి వెళ్లి వారి మోసాలకు బలి అవుతున్నారు. వాస్తవానికి జిరాక్స్ సెంటర్‌లో మీ సేవా కేంద్రం నిర్వహించరాదు. ఏ ప్రాంతానికి మంజూరు అయిందో అదే ప్రాంతంలో కేంద్రం నిర్వహించాలి. కానీ ఈ నిబంధనలు అతిక్రమించి మీ సేవా కేంద్రం నిర్వహిస్తున్నారు. బుధవారం గిరిజన రైతులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి మీ సేవ నిర్వాహకులపై ఫిర్యాదు చేశారు. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.600 నుండి రూ.1000 వరకు తమవద్ద వసూలు చేశారని రైతులు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ కిరణ్ వెంటనే విచారణకు ఆదేశించారు. ఆర్ఐ ఖలిక్ మీ సేవ కేంద్రానికి వెళ్లి విచారణ జరిపారు. విచారణలో గిరిజనుల నుండి అధిక డబ్బులు తీసుకున్నట్లు తేలిందని, మీ సేవా సామాగ్రిని స్వాధీనం చేసుకొని షోకాజ్ నోటీస్ ఇచ్చినట్లు తహసీల్దార్ కిరణ్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంకష్టహర చతుర్థి వేడుకలను జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడలోని గణపతి ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్ శర్మ శిరీష్ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఆలయంలో అష్టోత్తరం, పుష్పార్చన, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సమీక్ష

నవ తెలంగాణ-మందమర్రి



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకంపై వారంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఉపాధి హామీ పనిలో లేబర్‌లను పెంచాలని, అదే విధంగా నర్సరీల పర్యవేక్షణ గురించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్‌డిఓ దత్తా రావు, ఎంపీడీఓ ఎస్ రాజేశ్వర్, ఎంపీఓ బీరయ్య, రజియా, ఉపాధి హామీ సిబ్బంది, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీవీ రామన్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి



దండేపల్లి

నవతెలంగాణ-నస్పూర్

విద్యార్థులు సీవి రామన్ సేవలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సిరిమిల్ల వేణు అన్నారు. బుధవారం తీగల్పహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన చిత్రపటాలను పరిశీలించి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోశ పడిందని అన్నారు. వివిధ అంశాలను వెలుగులోకి తీసుకువచ్చిన శాస్త్రవేత్తల సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం : నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్లేట్ హైస్కూల్, లిటిల్ హాండ్స్ రాఘవేంద్ర, కలమడుగులోని వివేకానంద పాఠశాలల్లో బుధవారం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్లేట్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్, రక్త దానశిబిరాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, డీటీ రామ్మోహన్ రావు, ఆర్ఐ భానుచందర్ హాజయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన 383 ప్రాజెక్టులు వారు వీక్షించి విద్యార్థులను అభినందించారు. అలాగే పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 41 మంది ముందుకు వచ్చి రక్తదానం చేశారని ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకులు, ఏనుగు సుభాష్ రెడ్డి, ప్రిన్సిపల్ మరియా మేడం ఉపాధ్యాయులు కష్ణ, రంజిత్, రాజన్న, రిజ్వాన్ , భానుచందర్, విల్సన్ పాల్గొన్నారు. అదేవిదంగా లిటిల్ హాండ్స్ కరిమల, కలమడుగులోని వివేకానంద ప్రయివేట్ పాఠశాలలో సైన్స్ డే నిర్వహించగా ఆ కార్యక్రమానికి జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపల్, అమరగొండ సతీష్, శ్రీనివాస్ కరస్పాండెంట్, ఎర్ర సంపత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రామకృష్ణాపూర్ : జాతీయ సైన్స్ డే సందర్భంగా బుధవారం స్థానిక తవక్కల్ పాఠశాలలో సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్ఐ రాజశేఖర్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో 300 వరకు ప్రాజెక్ట్ మోడల్స్‌ని తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ప్రతి ప్రాజెక్ట్‌ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాసిపేట : కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్సు ప్రాజెక్టులను ప్రదర్శన చేశారు. ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్న, ప్రిన్సిపాల్ అందే నాగ మల్లయ్య ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు చేయాలని, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని పరిష్కరించుకోవడం కోసం బాల సైంటిస్టులుగా మీ బాధ్యత చాలా ఉందని విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రాజెక్టులు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

దండేపల్లి : ద్వారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

కాసిపేట : మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించగా విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముందుగా ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఎంపీఓ నాగరాజులను శాలువాలతో సైన్స్ టీచర్లు బండ శాంకరి, జ్యోతిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, జ్యోతి, పల్లె కృష్ణ గోపాల్ రావు, అర్చన, మాధవి లత, విద్యార్థులు పాల్గొన్నారు.



నస్పూర్



జన్నారం